بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 15.02.2019 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల విశ్వాసభరిత, ఆసక్తికర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 15.02.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. నేడు నేను ప్రస్తావించనున్న అనుచరులలో మొదటి పేరు హజ్రత్ ఖాలిద్ బిన్ ఖైస్ గారిది. హజ్రత్ ఖాలిద్ ఖజ్రజ్ తెగలోని బనూ బయాజా శాఖకు చెందినవారు. వీరి తండ్రి పేరు ఖైస్ బిన్ మాలిక్, వీరి తల్లి పేరు సల్మా బిన్తె హారిస్. వీరు 70 మంది అన్సార్‌తో కలిసి బైఅతె అఖ్బ సానియాలో పాల్గొనిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

రెండవ అనుచరులు హజ్రత్ హారిస్ ఖజమ. వీరు అన్సారి. వీరి ఉర్ఫ్ అబూబషర్. వీరు అన్సార్ వర్గము ఖజ్రజ్‌కు చెందినవారు. బనూ అబ్దిల్ అష్అల్ పక్షమునకు చెందినవారు. వీరు బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. వారు సల్లం హజ్రత్ హారిస్ బిన్ ఖజమ, హజ్రత్ అయాస్ బిన్ బకీర్ మధ్య సోదరభావము ఏర్పాటు చేశారు. తబూక్ యుద్ధము సందర్భమున ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె తప్పి పోయినప్పుడు వీరికి తన ఒంటె గురించి తెలియనప్పుడు ఆకాశ వార్తలు ఎలా తెలియునని దాంబికులు విమర్శించిరి. ఈ విషయము ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలిసినప్పుడు వారిట్లనిరి. అల్లాహ్ తఆలా నాకు తెలిపిన విషయములు మాత్రమే నాకు తెలుసు. అనంతరం ఇట్లనిరి. ఫలానా లోయలో ఆ ఒంటె వున్నదని అల్లాహ్ తఆలా నాకిప్పుడు సమాచారము తెలిపెను. కావున హజ్రత్ హారిస్ బిన్ ఖజమ వెళ్లి ఆ ఒంటెను వెతికి పట్టుకొచ్చిరి. హజ్రత్ అలీ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 40వ సం॥లో 67 సం॥ల వయసులో వీరు మదీనాలో మృతి చెందిరి.

మరో అనుచరులు హజ్రత్ ఖునైస్ బిన్ హుజాఫా. వీరి ఉర్ఫ్ అబూ హుజాఫా. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు మారక ముందే వీరు ఇస్లాం స్వీకరించిరి. ఎబిసీనియా వైపు రెండవ సారి ప్రస్థానము చేసిన ముస్లిములలో వీరు కూడ పాల్గొనిరి. మదీనాకు వలసపోయిన తర్వాత వీరు హజ్రత్ రఫా బిన్ అబ్దుల్ మున్జిర్ వద్ద యుండిరి. హజ్రత్ ఖునైస్, అబూ అబస్ బిన్ జబర్ మధ్య ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరభావము ఏర్పాటు చేసిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఉమ్ముల్ మొమినీన్ హజ్రత్ హఫ్స ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందు హజ్రత్ ఖునైస్ గారి సతీమణిగా యుండిరి.

హజ్రత్ ఖునైస్ బదర్ యుద్ధము తర్వాత మదీనా చేరుకోగా అనారోగ్యానికి గురైరి. ఈ వ్యాధితో వారు స్వస్థత పొందలేక పోయిరి. ఇలా వారు మృతి చెందిరి. అనంతరం హజ్రత్ హఫ్సతో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహము చేసుకొనిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖునైస్ అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. జన్నతుల్ బఖీ (సమాధి స్థలం)లో హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ప్రక్కన సమాధి చేయబడిరి.

హజ్రత్ హారిస బిన్ నూమాన్ నామము గల మరో అనుచరులున్నారు. వీరి ఉర్ఫ్ అబూ అబ్దుల్లాహ్. హజ్రత్ హారిస బిన్ నూమాన్ అన్సారి అనుచరులు. వీరు ఖజ్రజ్ తెగలోని బనూ నజ్జార్ శాఖకు చెందినవారు. వీరు బదర్,

ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు పెద్ద అనుచరులలో పరిగణింపబడుతారు. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లు ఉల్లేఖించిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద నుండి హజ్రత్ హారిస బిన్ నూమాన్ వెళ్లిరి. వారి సల్లం వద్ద జిబ్రాయీల్ కూర్చొని యుండిరి. వారిద్దరు నెమ్మదిగా మాట్లాడుకుంటుండిరి. హారిస వారికి సలాం చేయలేదు. వీరు సలాం ఎందుకు చేయలేదని జిబ్రాయీల్ అడిగిరి. నీవు సలాం ఎందుకు చేయలేదు ? అని హారిసతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. వారిట్లు వేడుకొనిరి. నేను మీ వద్ద ఒక వ్యక్తిని చూచితిని. వారితో మీరు నెమ్మదిగా మాట్లాడుచుండిరి. మీ మధ్య జోక్యము చేసుకోదలచక నేను సలాం చేయలేదు. నా వద్ద కూర్చున్న వ్యక్తిని నీవు చూచితివా? అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అవునని వారు సమాధానమిచ్చిరి. వారు జిబ్రాయీల్. ఇతను సలాం చేసినచో నేను సమాధానము ఇచ్చేవాడినని జిబ్రాయీల్ అనిరి. అనంతరం ఇతడు 80 మందిలో ఒకడని జిబ్రాయీల్ అనిరి. ఈ 80 మంది ఎవరని నేను అడిగినానని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. అందుకు జిబ్రాయీల్ ఇట్లు సమాధానమిచ్చిరి. హునైన్ యుద్ధములో మీ వెంట నిలకడగా నిలిచిన 80 మందిలో ఒకరు. వీరి ఆహారము, వీరి సంతాన ఆహారమునకు స్వర్గములో అల్లాహ్ తఆలా బాధ్యుడు.

మరో అనుచరులు హజ్రత్ బషీర్ బిన్ సాద్. వీరి ఉర్ఫ్ అబూనూమాన్. వీరి తండ్రి పేరు సాద్ బిన్ సాలబ. వీరు ఖజ్రజ్ తెగకు చెందినవారు. హజ్రత్ బషీర్ బిన్ సాద్‌నకు మూర్ఖత్వ కాలములో కూడ వ్రాయడం వచ్చేది. వీరు బైఅతె అఖ్బ సానియాలో 70 మంది అన్సార్‌తో కలిసి పాల్గినిరి. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. షాబాన్ హిజ్రి 7వ సం॥లో బషీర్ బిన్ సాద్ నాయకత్వములో ముప్పై మందితో కూడిన ఒక బృందమును ఫిదక్ బిన్ మిర్రహ్ వైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపించిరి. ఇదే విధంగా షవ్వాల్ హిజ్రి 7వ సం॥లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మూడు వందల మందితో కూడిన బృందము వెంట వీరిని యమన్, జవార్ ప్రాంతమునకు పంపిరి. అక్కడ ఘత్ఫాన్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఐనా బిన్ హస్నుల్ ఫరాదితో కలిసి ఇస్లాంనకు విరుద్ధముగా ప్రణాళికలు రచించుచుండిరి. హజ్రత్ బషీర్ వారిపై దాడి చేసి వారిని చెదరగొట్టిరి.

మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ నూమాన్ బిన్ బషీర్ ఇట్లు ఉల్లేఖించిరి. నాకు నా తండ్రి కొంత ధనమిచ్చెను. అందుకు నా తల్లి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విషయము పట్ల సాక్ష్యముగా చేయనిదే నేను ఒప్పుకోనని అనిరి. నాకిచ్చిన కానుక గురించి నబీ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా చేయుటకు నా తండ్రి నన్ను వారి వద్దకు తీసుకెళ్లిరి. నీవు నీ పిల్లలందరికి ఇలాగే ఇచ్చినావా అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. ఇవ్వలేదని నా తండ్రి బదులిచ్చిరి. వారిట్లనిరి. అల్లాహ్‌తో భయపడుము. తమ సంతానము పట్ల న్యాయముగా వ్యవహరించుము. నా తండ్రి తిరిగి వచ్చి ఆ కానుకను తిరిగి తీసుకొనిరి. నన్ను మీరు సాక్షిగా చేయకండి. ఎందుకనగా నేను దౌర్జన్యమునకు సాక్షిగా నిలవలేను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి దీనిని వివరించుచు ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఆదేశము చిన్న చిన్న విషయములకు కాక చాలా విలువైన విషయములకు వర్తించును.

ఈ విషయమును మరింత వివరించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒక బాలుని ఫిర్యాదు వలన ఇతనికి కూడ నీవు ఆ వస్తువు ఇవ్వుము లేనిచో అతనితో కూడ తిరిగి తీసుకొమ్మని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం

ఎందుకు ఆదేశించారు. ఇందులో గల వివేకమేమనగా తల్లిదండ్రుల విధేయత పిల్లలపై తప్పనిసరి అయినట్లే పిల్లలతో సమానంగా వ్యవహరించుట, సమానంగా ప్రేమించుట కూడ తల్లిదండ్రుల బాధ్యత. కాని తల్లిదండ్రులు ఇలా సమానంగా వ్యవహరించక పక్షపాతముతో వ్యవహరించినచో పిల్లలు తమ కర్తవ్యములను విస్మరించక పోయినను తమ కర్తవ్యములను నిర్వర్తించుటలో అనగా తల్లిదండ్రులకు సేవలందించుటలో ఆనందము, సంతోషమును పొందరు. ఇనగా తల్లిదండ్రులు ఇలా వ్యవహరించినచో పిల్లలకు నష్టము కలిగించును, పిల్లలు తల్లిదండ్రుల మధ్య గల ప్రేమానురాగాలను అంతము చేయును. కొన్ని సందర్భాలలో తల్లిదండ్రులు పెద్ద కుమారునికి ఉన్నత విద్య చదివిస్తారు. కాని చిన్న పిల్లల సమయమున ఉద్యోగ విరమణ చేసినందున లేదా ఆదాయము తగ్గినందున వారికి ఉన్నత విద్య అందించలేక పోతారు. కావున ఇటువంటి పరిస్థితిలో విమర్శ చేయరాదు. కాని ఇందుకు భిన్నంగా ఒక తండ్రి భార్యా పిల్లలున్న తన పెద్ద కుమారునికి రెండు వేల రూపాయలిచ్చి నీవు వ్యాపారము చేసుకో అని చెప్పగా రెండవ కుమారుడు కూడ సంతానము పొందినప్పుడు ఏమియును ఇవ్వకపోవడం సమంజసము కాదు.

హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్‌హు ఖిలాఫత్ కాలములో హిజ్రి 12 వ సం॥ హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ నాయకత్వములో జరిగిన ఐనుత్తమర్ యుద్ధములో హ్రజత్ బషీర్ పాల్గొనిరి. వారక్కడే అమరులైరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్ర సంకల్పము (ఉమ్ర ఖజా) ను పూర్తి చేసుకొనుటకు జిల్ ఖాద హిజ్రి 7వ సం॥లో బయలు దేరినప్పుడు తమ ఆయుధములను వారు ముందుగా పంపించిరి. వాటికి హ్రజత్ బషీర్ బిన్ సాద్‌ను పర్యవేక్షకులుగా నియమించిరి. ఉమ్ర ఖజాను వివరించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. హుదైబియా శాంతి ఒప్పందము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను, వారి అనుచరులను ఉమ్ర చేయకుండా అవిశ్వాసులు అడ్డుకొనిరి. అప్పుడు కొన్ని నిబంధనలు ఖరారైనవి. అందులో ఒక దాని ప్రకారము వారు సల్లం తమ అనుచరులతో కలిసి ఉమ్రా చేయవచ్చునని యుండెను. కావున జిల్ ఖాద హిజ్రి 7వ సం॥లో వారు సల్లం తమ రెండు వేల అనుచరులతో కలిసి ఉమ్ర, కాబా ప్రదక్షిణ చేసిరి. ప్రదక్షిణ దృశ్యమును అవిశ్వాసులు చూడలేకపోయిరి. కనుక వారు పర్వతములపైకి చేరిరి. వీరిని ఆకలి, మదీనా జ్వరము అతలాకుతలం చేయగా, వీరెలా ప్రదక్షిణ చేయగలరని కొందరు అవిశ్వాసులు వ్యంగ్యముగా మాట్లాడిరి.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో ఇట్లనిరి. తమ శక్తిని బహిర్గతపరచుము. గట్టి కండలు కనిపించే విధంగా తమ చద్దర్లు కప్పుకొనుము. భుజాలను మంచిగా చూపించుచు ప్రదక్షిణ చేయగలరు. దీనిని అరబి భాషలో 'రమల్' అంటారు. ఈ పద్ధతి ఇప్పటికి కొనసాగుచున్నది. ప్రళయ దినము వరకు కొనసాగను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ జీవితములో నాలుగు సార్లు ఉమ్ర, ఒక సారి హజ్ చేశారని హదీసులో గలదు.

హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్ హస్తమున సఖీఫా బనూ సాయిదహ్ రోజున బైఅత్ చేసిన మొదటి వ్యక్తి హ్రజత్ బషీర్ బిన్ సాద్ అన్సారి. సఖీఫా బనూ సాయిదహ్ ఏమిటి? దీనిని వివరించుచు హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇక్కడ సఖీఫా బనీ సాయిదహ్‌లో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత బనూ ఖజ్రజ్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాకాధిత్వము గురించి ఒక సమావేశము ఏర్పాటు చేసిరి. ఈ సమావేశము గురించి హ్రజత్ ఉమర్‌నకు వార్త అందించబడెను. దాంబికులు, అన్సార్ వలన ఏదో పీడనము తలెత్తే అవకాశమున్నదని కూడ వారికి తెలుపబడెను. కావున హ్రజత్ అబూబకర్ సిద్దీఖ్‌ను తీసుకొని హ్రజత్ ఉమర్ సఖీఫా బనీ సాయిదహ్

చేరుకొనిరి. అక్కడికి చేరకోగా బనూ ఖ్జ్రజ్ ఉత్తరాకాధిత్వమును ఆశించుచున్నారని తెలిసినది. ఇందుకు బనీ ఔస్ వ్యతిరేకించుచుండిరి. ఖురైష్ నుండే పాలకులు ఏర్పడతారనే నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హదీసును ఒక అన్సారి అనుచరుడు గుర్తు చేసెను. ఈ విషయము అక్కడున్న అధికులను ప్రభావితం చేసెను. కావున అన్సార్ తమ కోరికను విరమించుకొనిరి. ఇలా తక్షణమే అందరు అబూబకర్ ఖిలాఫత్ పట్ల బైఅత్ చేసిరి.

హజ్రత్ అబూ మసూద్ అన్సారి ఇట్లు ఉల్లేఖించిరి. ఒకసారి మేము సాద్ బిన్ ఉబాదహ్ సభలో యుండగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మా వద్దకు వచ్చిరి. మీపై దురూద్ పంపాలని అల్లాహ్ తఆలా మమ్ములను ఆదేశించెను. మేము మీపై దురూద్ ఎలా పంపాలని హజ్రత్ బషీర్ బిన్ సాద్ సందేహమడిగిరి. ఈ ప్రశ్న అడిగిన తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా యుండిరి. వారితో ఈ ప్రశ్న అడగకుంటే బాగుండునని మేము భావించితిమి. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు పంపగలరని అనిరి.

اللھم صل علی محمد وعلی اٰل محمد کما صلیت علی اٰل ابراھیم وبارک علی
محمد وعلی اٰل محمد کما بارکت علی اٰل ابراھیم فی العالمین انک حمید مجید

సలాం ఎలా పంపాలో మీకు తెలిసిన విషయమే.

اللھم صل علی محمد وعلی اٰل محمد وبارک وسلم انک حمید مجید

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను ఒక విషయములో దుఆ చేయగలరని కూడ చెప్పదలచితిని. గత కొద్ది రోజుల క్రితం బంగ్లాదేశములో కొందరు అల్లరిమూకలు అహ్మదీయుల గృహములు, దుకాణములు మొదలగు వాటిపై దాడి చేసిరి. కొన్ని గృహములను దహనము చేశారు, కొన్ని దుకాణాలను దోచుకొని, దహనం చేశారు. కొందరు అహ్మదీయులు గాయాలపాలైనారు. అక్కడి పరిస్థితులను అల్లాహ్ తఆలా చక్కదిద్దుటకు దుఆ చేయగలరు. క్షతగాత్రులైన వారికి అల్లాహ్ తఆలా త్వరగా ఆరోగ్యము ప్రసాదించాలని దుఆ చేయగలరు. వారి నష్టములను కూడ పూర్తి చేయుగాక! అక్కడ వారు శాంతియుతంగా సభ నిర్వహించుకొందురు గాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నమాజుల తర్వాత నేను ఒక పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును. ఇది గౌ॥ మర్యమ్ సిద్దీఖ దున్యాపూర్, పాకిస్తాన్ గారిది. వీరు లయీఖ్ అహ్మద్ ముష్తాఖ్ ముబల్లిఘ్ ఇంచార్జి దక్షిణ అమెరికా గారి తల్లి కాగా షేఖ్ ముజఫ్ఫర్ అహ్మద్ గారి సతీమణి. 1 ఫిబ్రవరి తేదీన 74 సం॥ల వయసులో వీరు మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون హుజూరె అన్వర్ మృతురాలి సద్గుణములను ప్రస్తావించి వారిని అల్లాహ్ తఆలా క్షమించాలని, కరుణించాలని, వారి స్థాయి అంతస్థులు పెరగాలని దుఆ చేసిరి. వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగింతురు గాక! వారి దుఆలను తమ పిల్లల మేలు కొరకు ఆమోదించుగాక!

☆ ☆ ☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.................................................................

.................................................................

.................................................................